
వనపర్తిలో మటన్ కొడుతూ ప్రచారం చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

# నీరాజనం

- ఉమ్మడి జిల్లాలో కారు.. ప్రచార హోరు
- జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్
- జనజాతరను తలపిస్తున్న పల్లెలు, పట్టణాలు
- నిత్యం ప్రజలతో మమేకమవుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

గులాబీ దండు గర్జిస్తున్నది. పార్టీ జెండా రెపరెపలాడుతున్నది. బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ప్రజలు నీరాజనం పడుతున్నారు. గ్రామాలు, పట్టణాలు జన ఉప్పెనతో గులాబీమయంగా మారుతున్నాయి. బ్యాండ్‌మేళాలు, మంగళ హారతులు, బతుకమ్మలతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. జై తెలంగాణ.. జైజై కేసీఆర్ నినాదాలు మార్మోగుతున్నాయి. సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్, హన్వాడ మండలంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డితోపాటు కొత్తకోట, జడ్చర్ల, దామరగిద్ద, మక్తల్, కృష్ణ, తెలకపల్లి, కడ్తాల, మల్దకల్, రాజోళి, వడ్డేపల్లి మండలాల్లో ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, జైపాల్ యాదవ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సహకారంతో వారి నియోజకవర్గాల్లో జరిగిన ప్రగతిని వివరించారు. మళ్లీ ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. గులాబీ నీడనే ఉంటామని, కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు పలికారు.

- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 3


హన్వాడ : ప్రచారంలో బీఆర్‌ఎస్ జెండాతో ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్


కావేరమ్మపేటలో ప్రచారం చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


కారు గుర్తుకు ఓటేయాలని మహిళలకు చెబుతున్న నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి


ఇస్త్రీ చేసి ప్రచారం చేస్తున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి


గద్వాల మండలం పెద్దొడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు


చిన్నధన్వాడలో ప్రచారం నిర్వహిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం


కడ్తాల మండలం రేఖ్యా తండాలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రచారం..


తలకొండపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


మహబూబ్‌నగర్‌రిటర్నింగ్ అధికారి కార్యాలయం

## నామినేషన్ల ఘట్టం మొదలైంది

మహబూబ్‌నగర్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాలో శుక్రవారం నామినేషన్ల పర్వం మొదలైంది. ఈనెల 10వ తేదీ వరకు నామినేషన్ల ఘట్టం పూర్తి కానున్నది. తొలిరోజు ఉమ్మడి జిల్లాలో ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కొల్లాపూర్‌లో ఇద్దరు, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అలంపూర్, మహబూబ్‌నగర్‌లో ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. కొల్లాపూర్ నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సతీమణి బీరం విజయ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు బీజేపీ అభ్యర్థిగా ఎల్లేని సుధాకర్‌రావు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కల్వకుర్తి నియెజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి బాదేపల్లి రాజు, మహబూబ్‌నగర్ నుంచి స్వతంత్ర అభ్యర్థి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, నాగర్‌కర్నూల్ నుంచి సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ నుంచి కె.శంకర్, అలంపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ప్రేమలత పల్లయ్యలు నామినేషన్లు దాఖలు చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.


మద్దెలబండలో మాట్లాడుతున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి